

రాయలసీమ దరువు

APTEL/26/A7874

www.rayalaseemadaruvu.com

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

నూతనంగా వెలువడుతున్న 'రాయలసీమ దరువు' తెలుగు దినపత్రికలో పని చేయుటకు విలేకరులు కావలెను.

చట్టాలపై అవగాహన ఉండి రాజకీయ విశ్లేషణ, సమస్యల పట్ల అవగాహన, వినూత్న శైలిలో వార్తలు రాయగలిగే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి

94940 39030
85010 70080

ప్రచురణ : శ్రీ సత్యసాయి /అనంతపురం | ఎడిటర్ : ఎనుముల కుల్లాయప్ప | శనివారం 31 అక్టోబర్ 2026 | సంపుటి : 01, సంచిక : 40 | పేజీలు : 04, వెల రూ.2

పక్షవాత బాధితులకు ఉచిత వైద్యం



- పక్షవాత బాధితులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు
- ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్యసేవలు కొనసాగిస్తూనే, ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ పక్షవాతం బాధితులకు చికిత్సను క్రమంగా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు.

పక్షవాత బాధితులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్యసేవలు మిగతా 2లో

- రైతులకు అన్నిరకాలుగా అండగా ఉంటాం..
- యుద్ధప్రాతిపదికన విద్యుత్, రహదారులు, సమాచార వ్యవస్థల పునరుద్ధరణ పనులు
- దాదాపు 3.5 లక్షల హెక్టార్లలో వ్యవసాయ పంటలు, 23 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు నష్టం
- భారీ వర్షాలతో రాష్ట్రంలోని జలాశయాలు, భూగర్భ జలమట్టాలకు గణనీయమైన ప్రయోజనం
- క్షేత్రస్థాయి సిబ్బందితో నేరుగా మాట్లాడుతూ పనులను వేగవంతం చేస్తున్న ముఖ్యమంత్రి
- అర్నబ్ తుపాను సృష్టించిన విలయం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారు.
- "తుపాను ప్రభావిత ప్రాంతాల్లో చివరి వ్యక్తికి సహాయం అందేంత వరకు, ప్రతి సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు నేను విశ్రమించను" అని ఆయన స్పష్టం చేశారు.
- తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులను నెలకొల్పేందుకు ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఇదే సంకల్పంతో పనిచేయాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.

అర్నబ్ తుపాను: చివరి బాధితుడికి సాయం అందేవరకు

విశ్రమించేది లేదు

అర్నబ్ తుపానుతో ఏపీ అతలాకుతలం



అర్నబ్ తుపాను సృష్టించిన విలయం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు ముఖ్యమంత్రి చంద్ర బాబు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారు. "తుపాను ప్రభావిత ప్రాంతాల్లో చివరి వ్యక్తికి సహాయం అందేంత వరకు, ప్రతి సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు మిగతా 2లో

చంద్రబాబూ.. నీ తప్పులు చాలా దూరం వెళ్తాయి!



- మీరు ఏం చేశారని ప్రజలు ఓట్లు వేస్తారంటూ చంద్రబాబు సర్కార్‌ను వైఎస్సార్‌సీపీ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి నిలదీశారు.
- హౌసింగ్ కాలనీల్లో ఒక్క రూపాయి పనులైనా చేశారా?. పులివెందులకు మెడికల్ కాలేజీ వస్తే మీరే వద్దన్నారు.

మీరు ఏం చేశారని ప్రజలు ఓట్లు వేస్తారంటూ చంద్రబాబు సర్కార్‌ను వైఎస్సార్‌సీపీ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి నిలదీశారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. మిగతా 2లో

బ్యాంకులను కాంగ్రెస్ సొంత సంస్థల్లా వాడుకుంది

- ఐడీబీఐ వాటాల విక్రయాన్ని సమర్థించిన నిర్మలా సీతారామన్
- కాంగ్రెస్ హయాంలో రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయని ఆరోపణ
- మొండి బకాయిలపై గత ప్రభుత్వాలను విమర్శించిన మంత్రి



ఐడీబీఐ బ్యాంకులో మెజారిటీ వాటా విక్రయించాలన్న మిగతా 2లో

నవంబర్ 1 ర్యాలీ వాయిదా వేయండి.. సోనియా గాంధీకి ఢిల్లీ వ్యాపారుల విజ్ఞప్తి

- దీపావళి సీజన్‌లో రూ.12,000 కోట్ల వ్యాపారంపై ప్రభావం పడుతుందని ఆందోళన
- ర్యాలీ వల్ల ట్రాఫిక్, సరుకు రవాణా స్తంభించిపోతాయని లేఖలో వెల్లడి
- వాయిదా కుదరకపోతే రాంలీలా మైదానం బదులు బురారీకి మార్చాలని సూచన



కాంగ్రెస్ పార్టీ నవంబర్ 1న రాంలీలా మైదానంలో తలపెట్టిన భారీ ర్యాలీని వాయిదా వేయాలని ఢిల్లీ వ్యాపారులు, పారిశ్రామికవేత్తల సంఘం (సీటీఐ) కోరింది. దీపావళి పండుగ సీజన్‌లో ఈ ర్యాలీ వల్ల తమ వ్యాపారాలు తీవ్రంగా దెబ్బతింటాయని, రూ.10,000 కోట్ల నుంచి రూ.12,000 కోట్ల వరకు మిగతా 2లో

సీఎం పర్యవేక్షణతో పెను నష్టం తప్పింది



- రైతుల ఖాతాల్లోకి రూ.3,125 కోట్లు.. రెండో విడత నిధుల విడుదల!
- అర్నబ్ తుపాను నష్టంపై అమలాపురంలో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష
- జిల్లాలోని మున్సిపాలిటీల్లో ఈ రాత్రికే 100 శాతం విద్యుత్ పునరుద్ధరించాలని లక్ష్యం
- తుపానుకు సుమారు 8 వేల విద్యుత్ స్తంభాలు, 36 సబ్‌స్టేషన్లు ధ్వంసం

అర్నబ్ తుపాను కారణంగా దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను చక్కదిద్దే పనులను ప్రభుత్వం ముమ్మరం చేసింది. మున్సిపాలిటీల పరిధిలో ఈ రాత్రిలోగా 100 శాతం విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, కోనసీమ జిల్లా ఇన్‌చార్జి మంత్రి మిగతా 2లో

- మియాపూర్‌లో 550 ఎకరాలపై సుప్రీంకోర్టు తీర్పు
- భూముల విలువ రూ.50 వేల కోట్లు అని సీఎం వెల్లడి
- రూ.1.50 లక్షల కోట్ల ప్రభుత్వ భూములు కాపాడినట్లు ప్రకటన
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుపై భూ ఆక్రమణ ఆరోపణలు
- భూముల విక్రయ నిధులతో అభివృద్ధి పనుల ప్రతిపాదన
- తెలంగాణ రైజింగ్‌లో భాగస్వాములు కండి.. సీఎం రేవంత్
- మియాపూర్ భూముల విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
- రూ.50వేల కోట్ల విలువైన భూములు కాజేయాలని చూశారని ఆరోపించారు.
- మియాపూర్ భూముల వివాదాన్ని గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు.
- కేసీఆర్, ఆయన అనుచరులు కలిసి భూములు కొల్లగొట్టే ప్రయత్నం చేశారన్నారు. మియాపూర్‌లో 550 ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించాలని చూశారని ఆరోపణలు గుప్పించారు.

రూ.50వేల కోట్ల విలువైన భూములు కాజేసే కుట్ర

రూ.1.50 లక్షల కోట్ల ప్రభుత్వ భూములను కాపాడాం



మియాపూర్ భూముల విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం) మీడియాతో మాట్లాడుతూ.. రూ.50వేల కోట్ల విలువైన భూములు కాజేయాలని చూశారని ఆరోపించారు. మియాపూర్ భూముల వివాదాన్ని గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. కేసీఆర్, ఆయన అనుచరులు కలిసి భూములు కొల్లగొట్టే ప్రయత్నం చేశారన్నారు. మియాపూర్‌లో 550 ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించాలని చూశారని ఆరోపణలు గుప్పించారు. సుప్రీంలో బలమైన వాదనలు వినిపించి భూములను కాపాడామన్నారు. సుప్రీం తీర్పు రాగానే మిగతా 2లో

మూసీ ప్రక్షాళనకు మేము వ్యతిరేకం కాదు



- గాంధీ సరోవరం పేరిట పేదల ఇళ్లు కూల్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్న రాంచందర్ రావు
- కాంగ్రెస్ పార్టీ తమపై తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపణ
- విపక్షాల 'మాక్ పార్లమెంట్' ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని విమర్శ

మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును బీజేపీ అడ్డుకుంటోందని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనను తమ పార్టీ వ్యతిరేకించడం లేదని, అయితే 'గాంధీ సరోవరం' పేరిట పేదల ఇళ్లను కూల్చివేయడాన్ని మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.నాంపల్లిలోని మిగతా 2లో

ఆక్వా ఏరియేటర్లకు ఒక గంట పవర్ లేకపోతేనే కష్టం..

అలాంటిది రోజుల తరబడి కరెంట్ బంద్

రైతులను ఆదుకోని కూటమి ప్రభుత్వం

- రైతులను ఆదుకోకుండా బాబు సమీక్షల డ్రామా
- వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- సీఎం చంద్రబాబుపై వైఎస్ జగన్ మండిపాటు
- తుపాను ప్రభావిత జిల్లాల పార్టీ అధ్యక్షులతో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్
- రైతులకు వాటిల్లిన నష్టంపై ఆరా
- అండగా నిలవాలని పార్టీ నేతలు, నాయకులు, శ్రేణులకు దిశా నిర్దేశం



అర్నబ్ తుపాను వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయినా వారిని ఆదుకోవడంలో చంద్రబాబు సర్కార్ తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఆర్టీజీఎస్‌లో సమీక్షల పేరుతో డ్రామా చేస్తున్న సీఎం చంద్రబాబు అబద్ధాలు ప్రచారం చేస్తూ కేవలం ఆర్భాటానికే పరిమితం అవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా 2లో

ప్రజల గొంతు నొక్కడం పబ్లిక్ హియరింగా?



మూసీ సుందరీకరణ ముసుగులో రూ.లక్షన్నర కోట్ల లూటీకి కుట్ర: కేటీఆర్

సాగు, తాగునీటికి దిక్కులేదు.. మూసీకి 10 టీఎంసీలు తెస్తారా?

డీపీఆర్ లేని సుందరీకరణ ప్రాజెక్టుపై న్యాయ పోరాటం చేస్తాం

గ్లోబల్ సమ్మిట్ కాదు.. గోబెల్స్ సమ్మిట్

రాష్ట్రంలో కరువు లేదంటూనే మూసీ సుందరీకరణ పేరిట రేవంత్ ప్రభుత్వం మిగతా 2లో

మత్స్యకారుల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు అన్వేషించాలి

ఉప్పాడ రక్షణ గోడ పనులు వేగవంతం చేయండి

- దీపావళి తర్వాత మత్స్యకార గ్రామాల్లో పవన్ కల్యాణ్ క్షేత్ర స్థాయి పర్యటన
- మత్స్యకారుల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు కనుగొనాలని ఆదేశం
- తుపాను ప్రభావం, సహాయక చర్యలపై కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్



తీర ప్రాంత మత్స్యకారుల సమస్యలకు శాశ్వత పరిష్కారాలను అన్వేషించాలని అధికారులకు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. మిగతా 2లో

బ్యాంకులను కాంగ్రెస్ సొంత సంస్థల్లా వాడుకుంది

కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్థించారు. ఈ విక్రయంపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన విమర్శలకు ఆమె స్పందించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు బ్యాంకులపై రాజకీయ ఒత్తిళ్లు తెచ్చి, నిబంధనలకు విరుద్ధంగా రుణాలు ఇప్పించాయని ఆరోపించారు. వాటి ఫలితంగానే ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో భారీగా మొండి బకాయిలు పేరుకుపోయాయని విమర్శించారు.బ్యాంకులు, ఆర్థిక సంస్థలను కాంగ్రెస్ నేతలు తమ సొంత సంస్థల్లా వాడుకున్నారని నిర్మలా సీతారామన్ ఎక్స్‌లో పేర్కొన్నారు. తమకు నచ్చిన సంస్థలకు రుణాలు ఇవ్వాలని బ్యాంకు ఉద్యోగులపై ఒత్తిడి తెచ్చారని ఆరోపించారు. 1976లో ఇందిరా గాంధీ ప్రభుత్వం.. సంజయ్ గాంధీ వర్గానికి సంబంధమున్న సంస్థకు రుణాల విషయంలో రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గని ఎస్‌బీఐ ఛైర్మన్ ఆర్.కె. తల్వార్‌ను పదవి నుంచి తొలగించిందని గుర్తుచేశారు. మారుతి సంస్థకు రుణాల విషయంలోనూ 'సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా'పై సంజయ్ గాంధీ ఒత్తిడి తెచ్చారని ఆమె ఆరోపించారు.ఐడీబీఐ బ్యాంక్ గతంలో తీవ్ర సమస్యల్లో కూరుకుపోయిందని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. వీడియోకాన్, విన్‌సమ్, ఏబీజీ షిప్‌యార్డ్, కింగ్‌ఫిషర్ వంటి పెద్ద సంస్థలకు ఇచ్చిన రుణాలు మొండి బకాయిలుగా మారి బ్యాంకుకు భారీ నష్టాలు తెచ్చాయని తెలిపారు. ఈ సంస్థలకు కాంగ్రెస్ నేతలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం వృత్తిపరమైన నిర్వహణ, జాగ్రత్తతో కూడిన రుణ విధానాలు, రూ.25 వేల కోట్లకు పైగా మూలధన సాయం ద్వారా బ్యాంకును తిరిగి గాడిలో పెట్టిందని చెప్పారు. ఐడీబీఐ పునర్వ్యవస్థీకరణలో అన్ని నిబంధనలను పాటించామని స్పష్టం చేశారు.2024 ఫిబ్రవరిలో కేంద్రం విడుదల చేసిన భారత ఆర్థిక వ్యవస్థపై శ్వేతపత్రంలో గత ప్రభుత్వాల హయాంలో చోటుచేసుకున్న ఆర్థిక అవకతవకల వివరాలు ఉన్నాయని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో.. పలుకుబడి ఉన్నవారికి ఒక రకంగా, సామాన్యులకు మరో రకంగా బ్యాంకింగ్ సేవలు అందేవని విమర్శించారు.ఈ నెల 14న ఐడీబీఐ బ్యాంకులో 60.72 శాతం వాటాను కెనడాకు చెందిన ఫెయిర్‌ఫాక్స్ ఫైనాన్షియల్ హోల్డింగ్స్‌కు సుమారు రూ.53 వేల కోట్లకు విక్రయించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఇది భారత బ్యాంకింగ్ రంగంలో అతిపెద్ద విదేశీ పెట్టుబడిగా నిలవనుంది. ఈ నిర్ణయాన్ని రాహుల్ గాంధీ విమర్శిస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వాలు బ్యాంకులను ఏర్పాటు చేస్తే, మోదీ ప్రభుత్వం వాటిని విక్రయిస్తోందని వ్యాఖ్యానించారు. ఐడీబీఐ ఉద్యోగులకు అండగా ఉంటానని ఆయన తెలిపారు.

నవంబర్ 1 ర్యాలీ వాయిదా వేయండి.. సోనియా గాంధీకి ఢిల్లీ వ్యాపారుల విజ్ఞప్తి

నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీకి శుక్రవారం లేఖ రాసింది.సీటీఐ చైర్మన్ బ్రిజేష్ గోయల్ మాట్లాడుతూ.. తాము ర్యాలీకి వ్యతిరేకం కాదని, కేవలం దాని సమయంపైనే ఆందోళన చెందుతున్నామని స్పష్టం చేశారు. "నవంబర్ 6న ధనత్రయోదశి, 8న దీపావళి ఉన్నాయి. నవంబర్ 1 వ్యాపార సన్నాహాలకు అత్యంత కీలకమైన రోజు. ఆ రోజున 10 లక్షల మంది, 15,000 నుంచి 20,000 వాహనాలు ఢిల్లీ నగరంలోకి వస్తే, 20 ప్రధాన మార్కెట్లలో వ్యాపారాలు పూర్తిగా స్తంభించిపోతాయి. పండుగ పూట మా జీవనోపాధిని కాపాడాలని వినయంగా కోరుతున్నాం" అని ఆయన అన్నారు.ఈ ర్యాలీ వల్ల ఎదురయ్యే నాలుగు ప్రధాన సమస్యలను సీటీఐ తన లేఖలో ప్రస్తావించింది. పార్కింగ్ సౌకర్యాల కొరత, తీవ్రమైన ట్రాఫిక్ రద్దీ, సరుకు రవాణాకు అంతరాయం, హోల్‌సేల్, రిటైల్ వ్యాపారాలపై ప్రభావం వంటి అంశాలను వివరించింది. రాంలీలా మైదానంలో కనీసం 200 బస్సులకు కూడా పార్కింగ్ స్థలం లేదని, వేలాది వాహనాలను ఎక్కడ నిలుపుతారని ప్రశ్నించింది.రాంలీలా మైదానానికి 5 కిలోమీటర్ల పరిధిలోనే చాందినీ చౌక్, సదర్ బజార్, కన్నాట్ ప్లేస్, కరోల్ బాగ్, ఖరీ బావోలీ సహా 20 ప్రధాన మార్కెట్లు ఉన్నాయని సీటీఐ గుర్తుచేసింది. ఈ మార్కెట్లకు రోజుకు 5,000 ట్రక్కులు సరుకులను తీసుకురాగా, మరో 3,000 ట్రక్కులు దేశంలోని ఇతర ప్రాంతాలకు సరుకులను తరలిస్తాయని తెలిపింది. ర్యాలీ కారణంగా అక్టోబర్ 31 నుంచే రవాణా వ్యవస్థపై ప్రభావం పడే అవకాశం ఉందని వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.ఈ నేపథ్యంలో సీటీఐ రెండు డిమాండ్లను సోనియా గాంధీ ముందు ఉంచింది. మొదటిది, ర్యాలీని దీపావళి తర్వాత అంటే నవంబర్ 10 లేదా 11వ తేదీకి వాయిదా వేయడం. అది సాధ్యం కాకపోతే, ర్యాలీ వేదికను రాంలీలా మైదానం నుంచి బురారీ గ్రౌండ్‌కు మార్చాలని సూచించింది. బురారీలో 15,000 వాహనాలకు పార్కింగ్ సౌకర్యం ఉందని పేర్కొంది. గతంలో రాహుల్ గాంధీకి మూడుసార్లు లేఖ రాసినా స్పందన రాలేదని బ్రిజేష్ గోయల్ తెలిపారు. రాజకీయ కార్యక్రమాల కోసం పండుగ సీజన్‌లో తమ వ్యాపారాలను బలిచేయవద్దని వ్యాపారులు కోరుతున్నారు.

సీఎం పర్యవేక్షణతో పెను నష్టం తప్పింది

కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. అమలాపురంలోని విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయంలో ఆయన తుపాను నష్టంపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అర్నాబ్ తుపాను తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ముందునుంచీ నిరంతరం పర్యవేక్షించడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామని చెప్పారు. మత్స్యకారులను సముద్రంలోకి వెళ్లకుండా ఆపడం వంటి చర్యలు సత్ఫలితాలనిచ్చాయన్నారు. అయితే, విద్యుత్ శాఖకు ఊహించని స్థాయిలో నష్టం వాటిల్లిందని, జిల్లావ్యాప్తంగా సుమారు 8,000 విద్యుత్ స్తంభాలు నేలకూలాయని, 36 సబ్‌స్టేషన్లు పూర్తిగా దెబ్బతిన్నాయని వివరించారు.పునరుద్ధరణ పనులకు అవసరమైన సిబ్బంది, సామగ్రి అందుబాటులో ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు క్లిష్టంగా ఉన్నాయని తెలిపారు. గురువారం క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించిన ముఖ్యమంత్రి... తక్షణమే తెలంగాణ నుంచి 1,000 మంది సిబ్బందిని రప్పించారని చెప్పారు. అలాగే, తమిళనాడు ప్రభుత్వంతో చర్చించి అక్కడి నుంచి కూడా అదనపు సిబ్బందిని రప్పిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.అమరావతి, అక్టోబర్ 30: రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్ పథకం రెండో విడత కింద నేడు రూ.3,125.47 కోట్ల ఆర్థిక సాయం విడుదలకు ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు.రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 రైతు కుటుంబాలకు ఈ నిధులు అందనున్నాయని పేర్కొన్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.2,342.92 కోట్లు కాగా, కేంద్ర ప్రభుత్వ వాటా రూ.782.55 కోట్లుగా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ ద్వారా రూ.6 వేలు సమకూరుస్తున్నాయని వివరించారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఖరీఫ్‌లో రూ.7 వేలు, రబీలో రూ.7 వేలు, వేసవిలో రూ.6 వేల చొప్పున మూడు విడతల్లో రైతులకు సాయం అందిస్తున్నట్లు చెప్పారు.రైతులకు పెట్టుబడి సాయం అందించడంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని అచ్చెన్నాయుడు తెలిపారు. 2025--26 ఆర్థిక సంవత్సరంలో రూ.8,985.41 కోట్లు, 2026--27 తొలి విడతలో రూ.3,125.47 కోట్లను రైతులకు అందించినట్లు పేర్కొన్నారు.

పక్షవాత బాధితులకు ఉచిత వైద్యం

కొనసాగిస్తూనే, ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ పక్షవాతం బాధితులకు చికిత్సను క్రమంగా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. గత నెలలో ప్రయోగాత్మక ప్రాజెక్టు కింద తెనాలి జిల్లా ఆస్పత్రిలో పక్షవాతం బాధితులకు హబ్ అండ్ స్పోక్ విధానంలో చికిత్స అందించే ఏర్పాట్లు చేశామన్నారు. రక్తపు గడ్డలు కరిగించే చికిత్సలో భాగంగా 9 మందికి ఖరీదైన టెనెక్టేప్లేజ్ ఇంజెక్షన్లు ఇచ్చామని, వారు కోలుకున్నారని చెప్పారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో అక్టోబరు వరకు పక్షవాత రోగుల చికిత్స కోసం రూ.22.86 కోట్లు వ్యయం చేసినట్లు ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ తెలిపిందన్నారు

చంద్రబాబూ.. నీ తప్పులు చాలా దూరం వెళ్తాయి!

హౌసింగ్ కాలనీల్లో ఒక్క రూపాయి పనులైనా చేశారా?. పులివెందులకు మెడికల్ కాలేజీ వస్తే మీరే వద్దన్నారు. ఎన్నికల్లో ఇస్తామన్న హామీలు ఏమయ్యాయి?. ఈ మూడేళ్లల్లో ఏం చేశారో చెప్పి ఓట్లు అడగలరా?" అంటూ అవినాష్‌రెడ్డి ప్రశ్నించారు."చంద్రబాబు ఎంత బలహీనుడో రాష్ట్రం మొత్తానికి అర్థమైంది. బీటెక్ రవి ప్రచారం వింతగా, ఆశ్చర్యకరంగా ఉంది. ఏ హామీ నెరవేర్చారని టీడీపీ నేతలు ఓట్లు అడుగుతున్నారు?. వైఎస్సార్‌సీపీ కార్పొరేట్, కౌన్సిలర్ అభ్యర్థులను నామినేషన్‌లు వేయకుండా అడ్డుకున్నారు. మధ్యాహ్నం 1:30కు నామినేషన్లు వేసుకోవచ్చని చెప్పి పోలీసులే అడ్డుకున్నారు. మున్సిపల్ ఆఫీస్ ముందు ఆగి నామినేషన్లు వేసుకోవడానికి అనుమతి అడిగాం. నామినేషన్లకు అనుమతివ్వమని పోలీసులు స్పష్టంగా చెప్పారు" అని వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు."ప్రచారం కూడా వైఎస్సార్‌సీపీ నేతలను ప్రశాంతంగా చేసుకోనివ్వడం లేదు. ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నేతల ఆస్తులపై దాడులు చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ నేతల ఆస్తులపై దాడులు చేసిన వారికి కనీసం నోటీసులు కూడా ఇవ్వలేదు. పనికి మాలిన పనుల్నీ చంద్రబాబు హయాంలో జరుగుతున్నాయి. ఇలాంటి దాడులు గతంలో ఏనాడూ జరగలేదువేలాది మందిని బయట నుంచి తీసుకొస్తున్నారు.

మూసీ ప్రక్షాళనకు మేము వ్యతిరేకం కాదు

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఈరోజు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాంచందర్ రావు మాట్లాడారు. పేదల ఇళ్లకు ఎలాంటి నష్టం జరగకుండా మూసీని శుభ్రపరిచే ప్రణాళికలు ప్రభుత్వం సిద్ధం చేయాలని సూచించారు. ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు ఇవ్వడానికి నిధులు లేవని చెబుతున్న ప్రభుత్వం, మూసీ ప్రక్షాళన పేరుతో వేల కోట్లు ఖర్చు చేయడానికి సిద్ధమవ్వడం విచిత్రంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు ఇంత పెద్ద మొత్తంలో నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయని ఆయన ప్రశ్నించారు.ఢిల్లీలో విపక్షాలు తలపెట్టిన 'మాక్ పార్లమెంట్'పైనా రాంచందర్ రావు తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ నేతలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో యూపీఏ హయాంలో ములాయం సింగ్ యాదవ్ నాయకత్వంలో మాక్ పార్లమెంట్ నిర్వహిస్తే, దాన్ని ఎందుకు నిర్వహిస్తున్నారని సోనియా గాంధీ ప్రశ్నించిన విషయాన్ని గుర్తు చేశారు. పార్లమెంట్‌ను ప్రజాస్వామ్య దేవాలయంగా అభివర్ణించిన కాంగ్రెస్ నేత, మాజీ స్పీకర్ మీరా కుమార్ విషయాన్ని ప్రస్తావిస్తూ... ఇప్పుడు అదే కాంగ్రెస్ నేతలు రాజకీయ స్వలాభం కోసం ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

రూ.50వేల కోట్ల విలువైన భూములు కాజేసే కుట్ర..

భూములను స్వాధీనం చేసుకోవాలని అధికారులను ఆదేశించామని చెప్పారు. అవసరమైతే భూములను వేలం వేసి పేదల కోసం ఖర్చు చేస్తామని వెల్లడించారు.ఐఎమ్‌జీ భూముల అంశంలోనూ కోర్టుల్లో బలంగా వాదనలు వినిపించామని ముఖ్యమంత్రి అన్నారు. దీనిపై సుప్రీంకోర్టులో ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వచ్చిందని తెలిపారు. మంచిరేవులలోని 143 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు కేటీఆర్ ప్రయత్నించారని ఆరోపించారు. ఈ అంశంపైనా కోర్టుల్లో కొట్లాడి భూములను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇందులో 50ఎకరాలు యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు కేటాయించినట్లు వివరించారు. తాము అధికారంలోకి వచ్చాక కబ్జాకోరల్లో చిక్కుకున్న ప్రభుత్వ భూములను కాపాడుతున్నామని సీఎం తెలిపారు.కంచె గచ్చిబౌలి, మామిడిపల్లి భూములను కొట్టేసేందుకు బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నిస్తే న్యాయపోరాటంలో గెలిచామని సీఎం అన్నారు. గుర్రంగూడ అటవీ భూములను కేటీఆర్ అనుచరులు కబ్జాకు ప్రయత్నిస్తే సుప్రీం కోర్టులో పోరాడామని తెలిపారు. ప్రభుత్వం పోరాటంతో అది అటవీ భూమి అని సుప్రీం కోర్టు తెల్చి చెప్పిందని అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 400 ఎకరాల అటవీ భూమిని బీఆర్ఎస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేకు సజరానాగా అప్పగిస్తే సుప్రీం కోర్టులో పోరాడి రక్షించామని చెప్పుకొచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బీఆర్ఎస్ నాయకుల భూ ఆక్రమణలను అడ్డుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 3 ఏళ్లలో రూ.1.50 లక్షల కోట్ల విలువైన భూములను రక్షించామన్నారు.వనరుల సమీకరణకు నియమించిన మంత్రివర్గం ఉపసంఘం ఈ భూముల విక్రయం ద్వారా వచ్చే నిధులతో చేపట్టే అభివృద్ధి పనులపై అధ్యయనం చేస్తుందని రేవంత్ వెల్లడించారు. హరీశ్ రావు మామ హనుమంత రావు కబ్జా పెట్టిన భూములను సర్వే చేయకుండా అధికారులను అడ్డుకుంటున్నారని.. కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారన్నారు. భూముల ఆక్రమణపై ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు అనేక తప్పుడు ఆరోపణలు చేశారని మండిపడ్డారు. శాసనసభలో చర్చించి చర్యలకు దిగితే తేలు కుట్టిన దొంగల్లా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మియాపూర్ భూములపై ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తే బీఆర్ఎస్ నాయకులు ఎందుకు స్పందించడం లేదని రేవంత్ ప్రశ్నించారు. కనీసం రెవెన్యూ అధికారులను ఎందుకు అభినందించడం లేదని నిలదీశారు. పద్మాలయ స్టూడియో, ల్యాంకో భూములపై ఉమ్మడి రాష్ట్రంలో కేసులు వేసిన కేసీఆర్, హరీశ్ రావు.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు వాటిని స్వాధీనం చేసుకోలేదని అడిగారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరిపై కేసులు వేశారో వారితో కేసీఆర్, హరీశ్ రావు లాలూచీ పడ్డారని ఆరోపించారు.మియాపూర్ భూములపై ఇప్పటికైనా కుట్రలు మానాలని సీఎం హితవుపలికారు. మియాపూర్ భూముల విక్రయంతో వచ్చే నిధులను విద్యాభివృద్ధికి వినియోగిస్తామన్నారు. వాళ్ల భూముల ఆక్రమణలపై చర్చించేందుకు అసెంబ్లీకి రావాలని సీఎం డిమాండ్ చేశారు. రెండు గ్రామాల మధ్య వివాదాన్ని కేసీఆర్ తనకు అనుకూలంగా మలుచుకున్నారన్నారు. అక్కడి ఆక్రమణలను తేల్చి శ్రీకాంతాచారి అమరవీరుల కాలనీ నిర్మిస్తామని ప్రకటించారు. కేసీఆర్, కేటీఆర్ ఇప్పటికైనా బుద్ధి మార్చుకుని, ఆక్రమణలు చేయడం మానుకోవాలన్నారు. వాళ్ల ఆక్రమణలకు వ్యతిరేకంగా కోర్టులు తీర్పులు ఇస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారుమియాపూర్‌లో 550 ఎకరాల భూమిపై సుప్రీంకోర్టు తీర్పు తెలంగాణ ప్రభుత్వానికి అనుకూలంగా రావడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ భూముల పరిరక్షణ, గతంలో జరిగిన భూ లావాదేవీలపై మాట్లాడారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.1.50 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కాపాడినట్లు తెలిపారు. మియాపూర్ భూముల విలువ సుమారు రూ.50 వేల కోట్లు ఉంటుందని పేర్కొన్నారు.మియాపూర్ భూముల వ్యవహారంలో మాజీ సీఎం కేసీఆర్, ఆయన బంధువు దామోదర్‌రావు, గోల్డ్‌స్టోన్ ప్రసాద్‌పై రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేశారు. ఈ భూ లావాదేవీల్లో లగ్గరే కార్లు లంచంగా ఇచ్చారని, నగదు రూపంలో ముడుపులు అందాయని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా, ఎంపీగా, టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పటి నుంచే ఈ వ్యవహారంపై పోరాడుతున్నట్లు చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో మియాపూర్ భూముల పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. ఐఎంజీ భూములు, కంచ గచ్చిబౌలి, మామిడిపల్లి, గుర్రంగూడ అటవీ భూములు, మంచిరేవులలోని 143 ఎకరాలు సహా పలు ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను కాపాడినట్లు సీఎం వివరించారు.

అర్నబ్ తుపాను: చివరి బాధితుడికి సాయం అందేవరకు విశ్రమించేది లేదు

నేను విశ్రమించను" అని ఆయన స్పష్టం చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులను నెలకొల్పేందుకు ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఇదే సంకల్పంతో పనిచేయాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. గత నాలుగు రోజులుగా టెలీకాన్ఫరెన్స్‌లు, వీడియో కాన్ఫరెన్స్‌లు, క్షేత్ర స్థాయి పర్యటనలతో పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తూ సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.ఇవాళ పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు ప్రాంతంలో రెండో రోజు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లే ముందు కూడా ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యుత్, రహదారులు, సమాచార వ్యవస్థల పునరుద్ధరణలో సాధించిన పురోగతిని అధికారులు ఆయనకు వివరించారు. ముఖ్యమంత్రి స్వయంగా క్షేత్రస్థాయి సిబ్బందితో మాట్లాడుతూ పనుల పురోగతిని తెలుసుకుంటుండటంతో, యంత్రాంగం మొత్తం యుద్ధప్రాతిపదికన పనిచేస్తోంది.

యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు

తుపాను కారణంగా అతలాకుతలమైన వ్యవస్థలను తిరిగి గాడిన పెట్టేందుకు వివిధ శాఖలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. ముఖ్యంగా విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఏపీఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిచిపోయిన 5,404 గ్రామాలకు గాను, శుక్రవారం ఉదయం 10 గంటల నాటికి 4,881 గ్రామాలకు (దాదాపు 90%) విద్యుత్‌ను పునరుద్ధరించారు. దెబ్బతిన్న 552 సబ్‌స్టేషన్లలో 513 (93%) తిరిగి పనిచేయడం ప్రారంభించాయి. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, ఏలూరు జిల్లాల్లో విద్యుత్ సరఫరా పూర్తిగా పునరుద్ధరించబడింది.అయితే, తుపాను తీవ్రత ఎక్కువగా ఉన్న కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పనులు ఇంకా కొనసాగుతున్నాయి. కోనసీమలో 316 గ్రామాలకు గాను 87, పశ్చిమ గోదావరిలో 318 గ్రామాలకు గాను 154 గ్రామాల్లోనే విద్యుత్ సరఫరా అందుబాటులోకి వచ్చింది. ఈ రెండు జిల్లాల్లోనే ఇంకా 393 గ్రామాలకు విద్యుత్ అందించాల్సి ఉంది. కృష్ణా జిల్లాలో ఏపీసీపీడీసీఎల్ పరిధిలో ప్రభావితమైన 915 గ్రామాల్లో 867 గ్రామాలకు సరఫరాను పునరుద్ధరించారు. మరోవైపు, దెబ్బతిన్న 1,045 మొబైల్ టవర్లలో 661 పనిచేయడం ప్రారంభించాయి. ఆర్‌అండ్‌బీ రహదారులపై కూలిన 2,270 చెట్లను తొలగించి, 137 చోట్ల నిలిచిపోయిన రాకపోకలను 119 చోట్ల పునరుద్ధరించారు.

భారీ నష్టం.. మరోవైపు జల సమృద్ధి

తుపాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ, ఉద్యాన రంగాలు తీవ్రంగా నష్టపోయాయి. ప్రాథమిక అంచనాల ప్రకారం, 16 జిల్లాల్లో 3,52,254 హెక్టార్లలో వ్యవసాయ పంటలు, 23,211 హెక్టార్లలో ఉద్యాన పంటలు నీట మునిగాయి. ఈ నష్టంపై వాస్తవ పరిస్థితులను అంచనా వేసేందుకు కేంద్ర బృందాలు త్వరలో రాష్ట్రంలో పర్యటించనున్నాయి. వారికి క్షేత్రస్థాయిలో జరిగిన నష్టాన్ని వివరించి, గరిష్ఠంగా కేంద్ర సహాయం పొందేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.ఒకవైపు ఇంత నష్టం జరిగినప్పటికీ, కురిసిన భారీ వర్షాలు రాష్ట్ర జల వనరులకు ఊహించని మేలు చేశాయి. అక్టోబర్ 26 నుంచి 29 వరకు కురిసిన వర్షాల వల్ల రాష్ట్రానికి సుమారు 380 టీఎంసీల నీరు లభించినట్లు అధికారులు అంచనా వేశారు. సమర్థ నీటి నిర్వహణ ద్వారా రాష్ట్రంలోని రిజర్వాయర్లలో అదనంగా 4.68 టీఎంసీల నీటిని నిల్వ చేయగా, మరో 5-6 టీఎంసీలు చేరే అవకాశం ఉంది. చిన్న నీటిపారుదల చెరువుల్లోకి 22 టీఎంసీల నీరు చేరగా, భూగర్భ జలాలు 44 టీఎంసీల మేర పెరిగాయి. రాబోయే ఐదు రోజుల్లో గొట్టా బ్యారేజీకి 16.24 టీఎంసీలు, మడ్డువలసకు 12.01 టీఎంసీల వరద నీరు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఆర్నబ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో నష్టపోయిన రైతులను అన్నిరకాలుగా ఆదుకుంటామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (స్రూ జవీ జష్ణుఅఃతీఘిఎఐఐ చీఘిఅఐఐ) భరోసా కల్పించారు. నర్సాపురం మండలంలో నీట మునిగిన పొలాలను సందర్శించి, బాధిత రైతులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. రైతన్నలు అధైర్యపడవద్దని పేర్కొన్నారు. తుఫాన్ నష్ట తీవ్రతను అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఓ బృందం కూడా ఏపీలో పర్యటిస్తుందని వివరించారు.తుఫాన్ ప్రభావిత ప్రాంతాల పర్యటనలో భాగంగా ఈ రోజు (శుక్రవారం) నర్సాపురం, మొగల్తూరుల్లో ఏరియల్ సర్వే ద్వారా దెబ్బతిన్న పంటపొలాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. మొగల్తూరు, నర్సాపురం మండలాల్లో పర్యటించి, క్షేత్రస్థాయిలో ప్రభావిత ప్రాంతాల పరిస్థితిని అధ్యయనం చేశారు.

తక్షణమే తాగునీటి సమస్యను పరిష్కరిస్తా: సీఎం

పశ్చిమగోదావరి జిల్లాలోని నర్సాపురం – పాలకొల్లు రోడ్డులోని కొత్త కాలనీ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు కాన్వాయ్ వెళ్తుండగా ఖాళీ బిందెలతో మహిళలు నిల్చోని ఉన్నారు. మహిళలను చూసి సీఎం కారు దిగి సమస్యను అడిగి తెలుసుకున్నారు. తమ కాలనీలో సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. తమ కాలనీ ఏర్పాటుచేసి 25 ఏళ్ల గడిచిందని.. నేటికీ నీళ్లు లేవని మహిళలు తెలిపారు. తక్షణమే తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.పవన్ కల్యాణ్ కలిసి ఎన్నడూ చేయనంత కసరత్తు చేశామని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఇంతగా శ్రమించలేదని, ఎంపీటీసీ స్థాయి వరకు అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించామని వివరించారు.ఈ సందర్భంగా ప్రత్యర్థి పార్టీపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "మా ప్రభుత్వ సహనాన్ని, సంయమ నాన్ని గొడ్డలి పార్టీ దుర్వినియోగం చేస్తోంది. వాళ్లు సొంత కుటుంబంలోనే సంక్షోభాన్ని సృష్టించుకున్నారు. ఆస్తుల కోసం సొంత చెల్లెల్ని, తల్లిని మోసం చేస్తున్నారు. వారి ఆలోచన ప్యాటెన్ కోసం అయితే, మా ఆలోచన, తపన పేద ప్రజల కోసం" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. నేరాలు, ఘోరాలు చేసే పార్టీ సృష్టించే అడ్డంకులను దాటుకుని ముందుకు వెళతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఆక్వా ఏరియేటర్లకు ఒక గంట పవర్ లేకపోతేనే కష్టం.. అలాంటిది రోజుల తరబడి కరెంట్ బంద్

ఆర్టీజీఎస్‌లోని సీసీ కెమెరాల ఫుటేజ్‌తో పంట నష్టం అంచనా ఎలా సాధ్యం? అని చంద్రబాబును వైఎస్ జగన్ నిలదీశారు. అర్నబ్ తుపాను ప్రభావిత జిల్లాల పార్టీ అధ్యక్షులతో గురువారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా జిల్లాల్లో తుపాను ప్రభావం, రైతులకు కలిగిన నష్టం... ప్రజలు, రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం వివరాలు తెలుసుకున్న వైఎస్ జగన్.... పార్టీ పరంగా చేపట్టాల్సిన, చేయాల్సిన వాటిపై నాయకులకు, శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలు, రైతులకు తోడుగా, అండగా నిలబడాలని, వారితో ఉన్నామన్న భరోసా కల్పించాలని సూచించారు. తడిసిన, రంగు మారిన ధాన్యం కొనుగోళ్లు జ

హామీలు ఇవ్వడమే కాదు నిలబెట్టుకుని చూపించాం

సమర్థవంతమైన స్థానిక పాలన, వేగవంతమైన ప్రగతి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థులను గెలిపించాలి ఓటర్లకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపు అర్నబ్ తుఫాను సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పనితీరు మరొకసారి కనిపించిందన్న దగ్గుపాటి

అనంతపురం, అక్టోబర్ 30, దరువు న్యూస్ :



కూటమి ప్రభుత్వం హామీలు ఇవ్వడమే కాదు.. వాటిని అమలు చేసి చూపించామని. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేస్తామని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రజలంతా ఈ రెండున్నర ఇళ్లలో ప్రభుత్వం చేసిన మంచిని గుర్తించి కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కూటమి సాధించిన చారిత్రాత్మక విజయాలను, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ కాలంలోనే ప్రజా సంక్షేమ పథకాల్లో సరికొత్త విప్లవాన్ని తీసుకువచ్చామన్నారు. 'చెప్పాం, చేస్తున్నాం, చేస్తాం' అనే దృఢ నిశ్చయంతో ఎన్డీయే ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు, మెగా డీఎస్సీ సహా ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క మాటను అక్షరాలా నిలబెట్టుకుంటూ వస్తోందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ విధ్వంసకర పాలన వల్ల కుంటుపడిన వ్యవస్థలను బాగు చేస్తూనే, అర్హులైన ప్రతి ఒక్కరికీ నిరంతర సంక్షేమం, అభివృద్ధిని అందిస్తున్నామని, రాబోయే రోజుల్లోనూ ఈ ప్రగతి ప్రస్థానం మరింత వేగంగా కొనసాగుతుందని, దీనికి ఎన్డీయే పూర్తిగా కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి, సంక్షేమ పథకాల పంపిణీని మెరుగుపరచడానికి కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల మధ్య సమన్వయం ఎంతో అవసరమని, అందుకే 'ట్రిపుల్ ఇంజిన్ పాలన' కోసం స్థానిక సంస్థల్లో ఎన్డీయే అభ్యర్థుల గెలుపు అవసరమన్నారు. కూటమిలోని మూడు పార్టీల నుంచి యువకులు, సమర్థులైన అభ్యర్థులకు అవకాశాలు కల్పించామన్నారు. స్థానికంగా సాగుతున్న అభివృద్ధి పనులకు ఈ స్థానిక ఎన్నికల ఫలితాలు దిక్సూచిగా మారనున్నాయన్నారు. రాష్ట్రంలో విపత్తులు సంభవించినప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రోజుకు 20 గంటలకు పైగా పని చేస్తూ ప్రాణ ఆస్తి నష్టాన్ని నివారిస్తున్నారన్నారు. ప్రస్తుతం ఎదురైన 'అర్నబ్' తుఫాను ముప్పును ఎదుర్కోవడంలో ప్రభుత్వం చూపిన ముందస్తు సన్నద్ధత, ముఖ్యమంత్రి నిరంతర పర్యవేక్షణ, జిల్లా యంత్రాంగాలతో అహర్నిశలు జరిపిన సమన్వయ చర్యలు అందరూ స్పష్టంగా చూశారన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల భద్రతకు, తక్షణ సహాయక చర్యలకే ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని, బాధితులకు సకాలంలో తగిన సాయం అందించిన విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో

ఎన్నికలు జరిగే పట్టణాల్లో 144 సెక్షన్ అమలు


ఐదుగురికి మించి గుమిగూడితే చర్యలు తప్పవు : జిల్లా ఎస్పీ పి.జగదీష్

అనంతపురం, అక్టోబర్ 30, దరువు న్యూస్ :

జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా పోలీసుశాఖ పటిష్టమైన భద్రతా చర్యలు చేపడుతోందని లిజిల్లా ఎస్పీ పి.జగదీష్ తెలిపారు. పోలింగ్ జరిగే అన్ని పట్టణాల్లో ఎన్నికల నిబంధనలు, 144 సెక్షన్ అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది ఒకచోట గుమిగూడటం, సభలు, సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించడం నిషేధమని స్పష్టం చేశారు. ఎన్నికలు జరిగే పట్టణాలకు సంబంధం లేని బయటి ప్రాంతాల వ్యక్తులు పోలింగ్ సమయంలో ఆయా పట్టణాల్లో ఉండకూడదని ఎస్పీ స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల తరఫున ప్రచారం లేదా ఇతర ఎన్నికల కార్యకలాపాల కోసం వచ్చిన బయటి వ్యక్తులు నిర్దిష్ట గడువులోగా ఆయా పట్టణాలను విడిచి వెళ్లాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా పట్టణాల్లోనే ఉండే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణాల ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో ప్రత్యేక తనిఖీలు చేపడతారు. లాడ్జీలు, హోటళ్లు, ఫంక్షన్ హాళ్లు, ఇతర వసతి ప్రాంతాలపై నిఘా ఉంచుతారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు.

గల్లీ స్థాయి ఎన్నికలకు ఢిల్లీ స్థాయి లీడర్లా !

మంత్రి సత్య కుమార్ ధర్మవరం ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలు ఏమైనాయి నగర అభిరుద్ధికి నిబద్ధతతో పనిచేస్తాం ఇచ్చిన హామీలు అమలు చేస్తాం కాబట్టే టవర్ క్లాక్ సెంటర్‌లో బాండ్ పేపర్‌పై సంతకాలు చేస్తున్నాం వైసీపీ మేయర్ అభ్యర్థి చిట్లూరి రమేష్





అనంతపురం, అక్టోబర్ 30, దరువు న్యూస్ :

అనంతపురం నగర పాలక సంస్థ ఎన్నికల్లో కూటమి నేతలకు ఓటమి భయం పట్టుకుందని, అందుకే ఢిల్లీ స్థాయి నేతలను దిగుమతి చేసుకుని అసత్య ప్రచారాలు, ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి గెలవాలని చూస్తున్నారని వైసీపీ మేయర్ అభ్యర్థి చిట్లూరి రమేష్ గౌడ్ విమర్శించారు. ఎన్నికల్లో ఇస్తున్న హామీలపై నగరానికి చెందిన ఏజీ అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో పోటీ చేస్తున్న అభ్యర్థుల నుండి టవర్ క్లాక్ వద్ద బాండ్ పేపర్ పై సంతకాలు చేయించారు. ఈ సందర్భంగా వైసీపీ మేయర్ అభ్యర్థి చిట్లూరి రమేష్ మాట్లాడుతూ.. నిజాయితీతో, నిబద్ధతతో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్న సంకల్పంతో ఉన్నాం కాబట్టే ధైర్యంగా బాండ్ పేపర్ పై సంతకాలు చేస్తున్నామన్నారు. కూటమి అభ్యర్థి ఆచరణ సాధ్యం కానీ, అసత్య వాగ్దానాలు చేస్తున్నారు కాబట్టే బాండ్ పేపర్ పై సంతకాలు చేసేందుకు ముందుకు రావడం లేదన్నారు. కూటమి నేతలకు అభ్యర్థుల ప్రకటన నుండి మ్యానిఫెస్టో వరకు ఏ విషయం పైనా క్లారిటీ లేదని ఎద్దేవా చేశారు.స్థానికునిగా ప్రజల ఇబ్బందులు, అవసరాలు, సమస్యలు తెలిసిన వ్యక్తిగా ఆయా సమస్యలు, అవసరాలు తీర్చే దిశగా తమ హామీలు ఇచ్చామన్నారు.అయితే గత 50 ఏళ్లలో ఎప్పుడూ లేని రీతిలో ప్రస్తుత ఎన్నికలలో ప్రజలలో బయోత్పాతం నెలకొల్పేలా బీజేపీ నేతలు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పలు జిల్లాల నుండి బయటి వ్యక్తులను రప్పించడంతో పాటు ఢిల్లీ నుంచి కూడా నేతలను దిగుమతి చేసుకుంటున్నారని ఆయన విమర్శించారు. బీజేపీని గెలిపిస్తే అవి చేస్తాం ఇవి చేస్తాం అని చెప్పుకుంటున్న మంత్రి సత్య కుమార్ గత ఎన్నికల సమయంలో ధర్మవరం ప్రజలకు ఇచ్చిన హామీలను రెండున్నరేళ్లలో ఎందుకు అమలు చేయలేదని అయన ప్రశ్నించారు. ఓట్ల కోసం బీజేపీ నేతలు ఇస్తున్న అపద్దపు హామీలను నగర ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని ఇప్పటికే జిల్లా ఎస్పీని కోరామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ఎన్నికలు జరిపిస్తామని డిఐజి, జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారన్నారు. నగర ప్రజలు కూడా విజ్ఞతతో ఆలోచించి వైసీపీ మేయర్ స్థానంతో తోపాటు వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థుల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

వైసీపీ మేయర్, కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించండి





అనంతపురం, అక్టోబర్ 30, దరువు న్యూస్ :

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 19, 53, 39వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ అభ్యర్థులు సుకేష్, షేక్ రహంతుల్లా, సాకే చంద్రలతోపాటు మేయర్ అభ్యర్థి సి.రమేష్ గౌడ్‌కు అత్యధిక మెజార్టీలతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ప్రజలను వేడుకున్నారు. ప్రచారంలో మాట్లాడిన ఆయన.. గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అనంతపురం నియోజకవర్గానికి సుమారు రూ.1,200 కోట్ల అభివృద్ధి నిధులు తీసుకొచ్చామని, ప్రతి సచివాలయానికి రూ.20 లక్షలు కేటాయించి స్థానిక సమస్యలను పరిష్కరించామన్నారు. అలాగే అనంతపురానికి ప్రత్యేకంగా రూ.25 కోట్ల నిధులు మంజూరు చేయించి, నగర డివిజన్లను అభివృద్ధి చేశామన్నారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ప్రతి కుటుంబాన్ని కలుస్తామని, భవిష్యత్తులో అన్ని డివిజన్లను మరింత మెరుగైన పరిపాలన అందిస్తామని హామీ ఇచ్చారు. పోలింగ్ రోజున ప్రతి ఓటరు తన అసలు ఆధార్ కార్డును తీసుకొని ఉదయం గంటల్లోనే ఓటింగ్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్ ఉంటుందని, ఎవరికీ భయపడకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు అనుకూలంగా ఓటు వేయాలని ప్రజలను కోరుతూ, అనంత వెంకటరామిరెడ్డి నాయకత్వంలో, రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో అనంతపురాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. ప్రచారంలో ఆయా డివిజన్ల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

చివరి రోజు మిన్నంటిన కూటమి ప్రచార హోరు

ప్రచారంలో కేంద్ర మంత్రి తోఖన్ సాహు, మాధవ్ సహా కీలక నేతలు
ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో భారీ రోడ్ షో
కూటమి ర్యాలీకి పోటెత్తిన జనసందోహం.. 3పార్టీల్లో జోష్
మేయర్ అభ్యర్థి ఇస్తున్న ప్రతి హామీకి నాది బాధ్యత.. కేంద్ర మంత్రి తోఖన్ సాహు
అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కు నిధులు ఇస్తామని ప్రకటన
మీ ఓటు చాలా విలువైనది.. అనవసరంగా వృథా చేసుకోవద్దన్న బాబు మోహన్
మేయర్ తో పాటు 62 స్థానాల్లో గెలుస్తామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి





అనంతపురం, అక్టోబర్ 30, దరువు న్యూస్ :

అనంతపురం నగరంలో చివరి రోజు కూటమి పార్టీల మున్సిపల్ ఎన్నికల ప్రచారం హోరెత్తింది. కూటమి అభ్యర్థుల తరుఫున హేమా హేమీలు రంగంలోకి దిగి ప్రచారాలు నిర్వహించారు. శుక్రవారం జరిగిన ప్రచారంలో కేంద్ర సహాయ మంత్రి తోఖన్ సాహు, రాష్ట్ర మంత్రి సత్యకుమార్, పీవీఎన్ మాధవ్, ఎంపీ అంబికా, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ప్రముఖ నటుడు బాబు మోహన్ పాల్గొన్నారు. నగరంలో టవర్ క్లాక్ నుండి గాంధీ బజార్ వరకు వందలాది బైక్‌లతో భారీ రోడ్ షో నిర్వహించారు. నగర రహదారులన్నీ జన సందోహంతో పూర్తిగా స్తంభించిపోయాయి. తాడిపత్రి బస్టాండ్ గాంధీ సర్కిల్ బహిరంగ సభకు కూటమి మూడు పార్టీల శ్రేణులు వేలాదిగా తరలివచ్చారు. సభలో కేంద్ర మంత్రి తోఖన్ సాహు మాట్లాడుతూ.. బీజేపీ మేయర్ అభ్యర్థి కె.అజేష్ బాబును ఆశీర్వదించడానికి తాను స్వయంగా ఢిల్లీ నుండి వచ్చానని చెప్పారు. అజేష్ బాబు నగర ప్రజలకు ఇస్తున్న ప్రతి హామీని నెరవేర్చే పూర్తి బాధ్యతను ప్రధాని నరేంద్ర మోడీ ప్రతినిధిగా తాను తీసుకుంటున్నానని భరోసా ఇచ్చారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు-పవన్ లతో పాటు ఇక్కడ నగరంలో మేయర్‌ను గెలిపిస్తేనే 'త్రిబుల్ ఇంజన్ సర్కార్' బలం అందుతుందని, తద్వారా పట్టణాల అభివృద్ధి రాకెట్ వేగంతో సాగుతుందని స్పష్టం చేశారు. అనంతపురం దశాబ్దాల కల అయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ డిపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పరిశీలించిందని, దీనిని కచ్చితంగా పూర్తి స్థాయిలో మంజూరు చేయిస్తామని ప్రకటించారు. నగరంలోని ప్రధాన సమస్య అయిన డంపింగ్ యార్డును ఇక్కడి నుండి పూర్తిగా తొలగించి, వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్‌తో శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. నగర సమగ్ర ప్రగతి కోసం 16వ ఆర్థిక సంఘం నిధులను పెద్ద ఎత్తున అనంతపురానికి తీసుకొస్తానని, స్వచ్ఛమైన, సుందరమైన అనంతపురంగా తీర్చిదిద్దుతామని తోఖన్ సాహు హామీ ఇచ్చారు.







ప్రముఖ నటుడు బాబు మోహన్ మాట్లాడుతూ.. ఓటు అనేది ఎంతో విలువైనదని, ప్రజలెవరూ తమ అమూల్యమైన ఓటును అమ్ముకోవద్దని, వృథా చేసుకోవద్దని పిలుపునిచ్చారు. తాను ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో, నటుడిగా హాస్యాన్ని పండించి జనాన్ని నవ్వించాను తప్ప ప్రజలను ఎప్పుడూ మోసం చేయలేదన్నారు. బీజేపీ వైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అండ ఉందని, మరి ఒంటరిగా మిగిలిపోయిన వైసిపి వైపు ఎవరున్నారని ప్రశ్నించారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంతోనే దేశం, రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమని, ఓటర్లంతా ఆలోచించి కూటమికి పట్టం కట్టాలని కోరారు.

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రచారానికి ప్రజల నుండి వస్తున్న అపూర్వ స్పందన చూస్తుంటే కూటమి చారిత్రాత్మక విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గత రెండున్నరేళ్ల కూటమి పాలనలో అనంతపురం నగరంలో రూ. 350 కోట్లతో రికార్డు స్థాయిలో రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌలిక వసతులు కల్పించి, గత 15 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించామన్నారు. గత వైసిపి ప్రభుత్వం చేసిన రూ.10లక్షల కోట్ల అపారమైన అప్పుల వల్లే గతంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని మండిపడ్డారు. ప్రస్తుతం రూ. 107 కోట్ల కేంద్ర నిధులతో నగర తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కార ప్రాజెక్ట్ పనులు చేపట్టామని చెప్పారు. అమృత్ తాగునీటి పథకం ద్వారా ప్రతి ఇంటికీ సురక్షితమైన నీటిని సరఫరా చేస్తామని, అనంతసాగర్ చెరువుకట్టను వాకింగ్ ట్రాక్, లైటింగ్‌తో అద్భుతమైన ట్యాంక్ బండ్‌గా సుందరీకరిస్తామన్నారు. డంపింగ్ యార్డును తొలగించి అక్కడ ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్ మరియు నైట్ పార్కు తెస్తామని, ప్రతి ఇంటికీ పైప్‌లైన్ ద్వారా వంట గ్యాస్ అందిస్తామని వివరించారు. నడిమి వంకతో పాటు ఇతర వంకలకు సైడ్ వాల్స్ నిర్మించి ముంపు సమస్యకు శాశ్వత చెక్ పెడతామన్నారు. నగరంలోని ప్రముఖ కూడళ్లలో పబ్లిక్ టాయిలెట్లతో పాటు, మహిళల కోసం ప్రత్యేకంగా పింక్ టాయిలెట్లను' మరియు కాలుష్య నివారణ కోసం ఈవీ చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు, డిజిటల్ లైబ్రరీలు నిర్మించి యువతకు ఉపాధి కల్పిస్తామని, నగర ప్రజల భాగస్వామ్యంతో ప్రత్యేక అభివృద్ధి కమిటీని వేసి పారదర్శక పాలన అందిస్తామన్నారు. బీజేపీ మేయర్ అభ్యర్థి కె. అజేష్ బాబు గెలిస్తే ఢిల్లీ చూపు నిరంతరం అనంతపురం వైపే ఉంటుందని, మేయర్ అభ్యర్థితో పాటు 62 స్థానాల్లో కూటమి అభ్యర్థులందరినీ గెలిపించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.



అనంతపురం ప్రశాంతంగా ఉండాలంటే..

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

- రోడ్ షోలో వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు అనంత, పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, సీపీఐ నేత జగదీష్, మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్



అనంతపురం, అక్టోబర్ 30, దరువు న్యూస్ :

అనంతపురం నగరం ప్రశాంతంగా ఉండాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కోరారు. మేయర్, కార్పొరేటర్ ఎన్నికల్లో వైసీపీ, సీపీఐ అభ్యర్థులకు ప్రజలు పట్టం కట్టాలని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు శుక్రవారం నగరంలోని ఆర్ట్స్ కళాశాల హాస్టల్ వద్ద నుంచి సప్తగిరి సర్కిల్ వరకు వైఎస్ఆర్సీపీ నేతలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనంతపురంలో పరిస్థితి ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలని కోరారు. మరోసారి పొరపాటు చేస్తే అనంతపురం కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లిపోతుందని అన్నారు. గత ఎన్నికల సమయంలో వైఎస్ జగన్ కంటే ఎక్కువగా సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక ఉన్న పథకాలను కూడా నిలిపివేశారన్నారు. రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా మార్చేశారని విమర్శించారు. జిల్లా కేంద్రమైన అనంతపురంలో దోపిడీపాలన సాగుతోందన్నారు. కూటమి నాయకులకు డబ్బులు ఇస్తేనే ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు జరుగుతున్నాయని అన్నారు. అనంతపురం మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌తో పాటు 60 డివిజన్లలో వైసీపీ అభ్యర్థులను, 2 డివిజన్లలో సీపీఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రస్తుతం ఎన్నికల ప్రక్రియ నిరంకుశంగా జరుగుతోందని మండిపడ్డారు. పోరాటాల అనంతపురంలో అరాచకాలు సృష్టించాలని చూస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఆయన అనుచరులు సాగించిన అరాచకాలను ప్రజలు గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. నగరంలో సామాన్యుల నుంచి వ్యాపారుల వరకు ఎవరూ కూడా మనశ్శాంతిగా బతికే పరిస్థితి లేదన్నారు. ఇల్లు కట్టుకోవాలన్నా డబ్బులు ఇచ్చుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయని తెలిపారు. కూటమి అభ్యర్థులను గెలిపిస్తే ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండాపోతుందని అన్నారు. వైసీపీని గెలిపిస్తే జిప్రశాంత అనంతపురంతో పాటు అవినీతి పరులు, దౌర్జన్యకారుల నుంచి రక్షణ కల్పిస్తామని తెలిపారు. ప్రజలను కాపాడుకుంటాం.. కాపలాదారులుగా ఉంటాం అని భరోసా ఇచ్చారు. మేయర్ ఎన్నికల్లో గెలవడానికి ఢిల్లీ నుంచి డబ్బు మూటలతో వస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అన్న దమ్ములా ఉన్న మన మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. కూటమి అభ్యర్థులను గెలిపిస్తే అవినీతికి లైసెన్స్ ఇచ్చినట్టేనని అన్నారు. పోలింగ్ సమయంలో కూటమి నేతల దౌర్జన్యాలకు ఎవరూ భయపడొద్దని, కార్యకర్తలను తాకాలంటే ముందుగా తనను దాటాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ నుంచి కౌంటింగ్ వరకు అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజలు ధైర్యంగా వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.

▶▶వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకుడు నరేష్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలను అమలు చేసిన జగన్‌కు.. అపద్ధపు హామీలు, అరాచక పాలన సాగిస్తున్న చంద్రబాబుకు మధ్య ఈ ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. సుప్రీంకోర్టు జోక్యంతో 19 చోట్ల మళ్లీ నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందంటే కూటమి నాయకులు ఎలాంటి కుట్రలు, అరాచకాలు చేశారో ప్రజలు గమనించాలన్నారు. అనంతపురం మేయర్‌గా రమేష్‌తో పాటు 62 డివిజన్లలో వైసీపీ, సీపీఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

▶▶సీపీఐ రాష్ట్ర నేత జగదీష్ మాట్లాడుతూ.. వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్‌గౌడ్‌కు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలిపారు. రమేష్‌గౌడ్ గెలుస్తాడనే ఢిల్లీలో వణుకు మొదలైందని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన పథకాలు ప్రజల హృదయాల్లో నిలిచిపోయినట్లు చెప్పారు. ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని దొడ్డిదారిలో ప్రయత్నాలు జరుగుతున్నాయని, అందరూ కలిసికట్టుగా ఎదుర్కొని రమేష్‌గౌడ్‌ను గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.

▶▶వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో ఏ ఇంటికి వెళ్లినా తాము గత ఎన్నికల్లో కూటమికి ఓటు వేసి తప్పుచేశామని చెబుతున్నారని తెలిపారు. సుదీర్ఘమైన రాజకీయ అనుభవం ఉన్న అనంత వెంకటరామిరెడ్డి వంటి లీడర్‌ను పోగొట్టుకున్నామని బాధపడుతున్నారన్నారు. భూగర్భ విద్యుత్ కేబుల్, విమానాశ్రయం అంటూ కూటమి నేతలు అరచేతిలో వైకుంఠం చూపుతున్నారని.. అనంతపురం ప్రజలకు మొదటగా ప్రశాంతత కావాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ గల్లీ నుంచి ఢిల్లీ వరకు లీడర్లను పిలిపించి షో చేస్తున్నారని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా ఉండి అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రి విస్తరణ పనులు ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రశ్నించారు. అనంతపురంను అవినీతికి కేరాఫ్‌గా మార్చడానికే త్రిబుల్ ఇంజన్ సర్కార్ కావాలని కూటమి నేతలు కోరుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కుల, మతాల మధ్య చిచ్చుపెట్టడానికి వందలాది మందిని అనంతపురం తీసుకొచ్చారని తెలిపారు. ఢిల్లీ అహంకారానికి, అనంతపురం ఆత్మగౌరవానికి జరుగుతున్న ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. వైసీపీ హయాంలో అనంతపురంలో రూ.1200 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తే.. కూటమి వచ్చాక విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నారన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తాము అండగా ఉంటామని, తనను ఆశీర్వదించాలని కోరారు. అన్ని డివిజన్లలో వైఎస్ఆర్సీపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు.



Editor, Prblished and Owned by YENUMULA KULLAYAPPA, Published for D.No. 5-76, Bhanukota, Sri Satya Sai - 515621, Printed from Jai Sriram Publications D.No. 1-3-241, Rangaswamy nagar, Ananthapuramu 515001, EDITOR : YENUMULA KULLAYAPPA Mobile : 94940 39030.